

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 11 మే 2025 పేజీలు 8

## శుద్ధజలమా...

ఆర్ఓ ప్లాంట్ల తనిఖీ శూన్యం

# మాయా జాలమా..?



- పల్లె పల్లెకూ మంచి నీళ్ల వ్యాపారం
- దెబ్బతింటున్న ప్రజారోగ్యం
- నిఘా పెట్టని అధికారులు
- ఇష్టారాజ్యంగా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పోతులూరి వీరబ్రహ్మం కాలజ్ఞానంలో ఎప్పుడో చెప్పారంట.. మంచినీళ్లను కొనుక్కుని తాగుతారని చెప్పిన మాటలు ఇప్పుడు జరుగుతున్నాయి , తిరుపతి ఉమ్మడి జిల్లాల్లో మంచినీళ్ల వ్యాపారం పల్లె పల్లెకూ పాకుతుందని ప్రస్తుతం పల్లెల్లోని ఇదే పరిస్థితి ఉంది. ఎక్కడి కెళ్లినా మంచినీళ్లను కొనుక్కునే తాగాల్సిన పరిస్థితులు వచ్చేశాయి. బయట మాట అటుంచి ఇప్పుడు ఇళ్లలోని మంచినీళ్లు కొనుక్కున్నవే. ఆర్థిక స్థోమత ఉన్నోళ్లు ఇంట్లో వాటర్ ప్యూరిఫైర్ మిషన్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. దీనికి అన్ని డబ్బులెందుకులే అని వాటర్ ప్లాంట్లో కొనుక్కుంటే పోలా అనుకున్న వాళ్లు మరికొందరు. అధిక శాతం ప్రజలు ఆర్వో ప్లాంట్లపైనే ఆధారపడి భాగున్న ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఎక్కువగా ఆర్వో ప్లాంట్ల మంచినీళ్లను తాగితే శరీరానికి కావాల్సిన ఖనిజాలను కోల్పోయే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**కొరవడిన పర్యవేక్షణ....** ఆర్వో ప్లాంట్ల నిర్వహణపై సంబంధిత శాఖాధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. అధికారులు కనీస తనిఖీలు చేయక పోవడంతో కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఆర్వో ప్లాంట్లలో ఫిల్టర్ చేసిన నీటిని ప్లాస్టిక్ క్యాన్లలో పట్టి దర్జాగా విక్రయిస్తున్నారు. వాస్తవా నికి ఈ వాటర్ ప్లాంట్ల నిర్వహణకు అనుమతులు తీసుకోవలసి ఉంటుంది. కానీ చాలా వరకు ఎక్కడా అనుమతి తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. మినరల్ వాటర్గా ఆపోహపడుతున్న ఆర్వో వాటర్ను తాగితే అనారోగ్య సమస్యలు రావని జనం నమ్ము తున్నారు. దాంతో పల్లెల్లో సైతం ఆర్వో ప్లాంట్లు పుట్టుకొచ్చి జోరుగా నీళ్ల వ్యాపారం జరిగిపోతోంది. ఆర్వో ప్లాంట్ వద్ద 20 లీటర్ల క్యాను నీటికి రూ.10 నుండి రూ.15, డోర్ డెలివరీ చేస్తే రూ.20 నుంచి రూ.30 వసూళ్లు చేస్తున్నారు. ఇందులో కూలింగ్ వాటర్ అయితే 20 లీటర్ల క్యానుకు రూ.80లు నుండి రూ.100లు వరకు వసూళ్లు చేస్తున్నారు. వివాహాది శుభకార్యాలకు, సమావేశాలకు ఇదే వాటర్ని వినియోగిస్తున్నారు. పల్లెల్లో అయితే ప్లాస్టిక్ వాటర్ ప్యాకెట్లను బహిరంగంగానే విక్రయి స్తున్నారు. వాటర్ ప్యాకెట్లు వాడటం వల్ల ఎండ వేడికి రసాయనాలు వాటర్‌లో కలిసే ప్రమాదమున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలున్నాయి. అధికారులు ఈ వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసి నీటి సాంద్రత, ఫిల్టర్ల నాణ్యత, నీటి శుద్ధికి వినియోగిస్తున్న రసాయనాలు ఏ మేరకు వినియోగిస్తున్నారో తదితర అంశాలను నిర్ధారణ చేసుకోవలసి ఉంటుంది. కానీ అధికారులు ఎక్కడా కూడా ఆర్వో ప్లాంట్లను తనిఖీ చేసిన దాఖలాలు కనిపించలేదు. అటు పట్టణాలలో,

మిగతా 8లో

## పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురార్పణ, సేనాధిపతి ఉత్సవం నిర్వహించారు. పద్మావతి అమ్మవారి ఆలయంలో మే11 నుండి 13వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు జరుగనున్నాయి. భక్తులు ఒక్కొక్కరు రూ.150లు చెల్లించి వసంతోత్సవంలో

మిగతా 8లో

## గంగమ్మకు టీటీడీ తరపున సారె సమర్పణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మకు శనివారం టిటిడి తరపున టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ జె.శ్యామలరావులు సారె సమర్పించారు. మే6 తేదీన చాటింపుతో మొదలైన గంగమ్మ జాతర మే 13వ తేదీ వరకు జరుగనున్న విషయం విదితమే. ముందుగా సారెకు తిరుపతిలోని గోవిందరాజ స్వామి వారి ఆలయంలోని పుండరీకవల్లి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాలు, కళాబృందాల ప్రదర్శనల నడుమ ఊరేగింపుగా సారెను తీసుకెళ్లారు. అంతకుముందు శేషవస్త్రాలు, పసుపు కుంకుమ తదితర మంగళ ద్రవ్యాలతో కూడిన సారెను తిరుపతి ఎమ్మెల్యే ఎ.శ్రీనివాసులుకు టిటిడి ఛైర్మన్, టిటిడి ఈఓ అందజేశారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ గంగమ్మతల్లి సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి వారికి సోదరి అని ప్రతీతి అని, భక్తుల కోరికలు తీర్చే దైవంగా అమ్మవారు పూజలందుకుంటున్నారన్నారు. తిరుపతి, పరిసర ప్రాంతాల ప్రజల ఆచార వ్యవహారాలను, వారి జీవన విధానాలను ప్రతిబింబించేలా అపురూపంగా జాతర జరుగుతుందన్నారు. టిటిడి నిధులతో తాతయ్యగుంట గంగమ్మ



మిగతా 8లో

## బంగారు రుణాల రెన్యూవల్‌కు

# మోకాలొడ్డుతున్న బ్యాంకర్లు

### లబోదిబోమంటున్న రుణ లబ్ధిదారులు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** బంగారు రుణాల రెన్యువల్‌కు రొంపిచెర్ల భారతీయ స్టేట్ బ్యాంక్ అధికారులు మోకాలొడ్డుతున్నారని బంగారు రుణ లబ్ధిదారులు వాపోతున్నారు. రొంపిచెర్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సుమారు 2000 మందికి పైగా బంగారు నగలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారు. సంవత్సరం లోపలే వడ్డీ కడితే తక్కువ వడ్డీ పడుతుందని రైతులు తీసుకున్న బంగారు రుణాలను ప్రతి ఏడాది వడ్డీ చెల్లించి రుణాలను రెన్యువల్ చేసేవారు. అయితే ఈ ఏడాది స్టేట్‌బ్యాంక్‌లో అధికారులు బంగారు రుణాలు తీసుకున్న లబ్ధిదారులు అసలు, వడ్డీ పూర్తి చెల్లిస్తేనే రెన్యూవల్ చేస్తామని మొండికేశారు. దీంతో బంగారు రుణాలు తీసుకొని దోస, టమోటా పంటలు సాగు చేసిన రైతులకు 80శాతం నష్టాలు వచ్చాయి. ఈ దశలో పూర్తిగా రుణాలు చెల్లించాలని డిమాండ్ చేయడం బ్యాంకర్లకు తగదని రైతులు తెలిపారు. ఇతర బ్యాంకులలో వడ్డీ చెల్లిస్తే బంగారు రుణాలు రెన్యూవల్ చేస్తున్నారని తెలిపారు. ఒక ఎస్‌బీఐలో మాత్రమే అధికారులు లబ్ధిదారులు వేధిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని బంగారు రుణాలకు వడ్డీ

మిగతా 2లో



## బంగారు రుణాల రెన్యూవల్‌కు మోకాలొడ్డుతున్న బ్యాంకర్లు

(మొదటిపేజీ తరువాయి)

చెల్లించి రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

**బంగారు రుణాలపై మాప్రమేయం లేదు బ్యాంకు మేనేజర్..** బంగారు రుణాలకు సంబంధించి మా ప్రమేయం ఏమీ లేదు. పైఅధికారులకు తెలియచేస్తాం. బంగారు రుణాలు పొందిన ఖాతా దారులు రాతపూర్వ కంగా బ్యాంకు ఉన్నతా ధికారులకు తెలియ జేయాలని కోరారు. దీనిపై మేము కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలిపారు.

## యువతిని పెళ్లి చేసుకుంటానని మాయమాటలుచెప్పి గర్భవతిని చేసిన యువకుడు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని బీంగానపల్లి పంచాయతీ రాంపల్లి గ్రామానికి చెందిన 22 సంవత్సరాల యువతి తనను పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి గర్భవతిని చేశాడని శనివారం విలేకరుల సమావేశంలో తెలిపింది. ఆమె మాట్లాడుతూ రామసముద్రం మండలం అరికల పంచాయతీ చింపర పల్లెకు చెందిన శ్రీకాంత్‌తో గత కొన్ని సంవత్సరాల నుండి తమ తండ్రికి ఆర్థిక లావాదేవీలు ఉండేవని అప్పుడప్పుడు మా ఇంటికి




వస్తూ పోతూ ఉండేవాడని ఈ క్రమంలోనే మా ఇద్దరి మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడి ప్రేమగా మారిందని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి తనతో సంబంధం ఏర్పరచుకున్నాడని ఇప్పుడు నేను మూడు నెలల గర్భవతిని పెళ్లి చేసుకోమని అడుగగా నేను పెళ్లి చేసుకోనన్నాడని ఈవిషయం కొన్నిరోజులు ముందు పెద్దలకు తెలిపి వారిసమక్షంలోఅడుగగా నాకు ఎటువంటి సంబంధం లేదన్నాడని తెలిపింది. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని పోలీసు వారు నాకు న్యాయం చేయాలని కోరుతోంది.

## చుట్టుగుంటను మురికికుంటగా మారుస్తున్న వెరిటాస్ సైనిక్ స్కూల్

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సి రామాపురానికి కూతవేటు దూరంలో వెరిటాస్ సైనిక్ స్కూల్ ఉంది. ఈ పాఠశాలలో విద్యా భ్యాసం కోసం వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు హాస్టల్లో నివాసం ఉంటున్నారు. హాస్టల్ నుంచి వచ్చే మురుగునీరు, వివిధ రకాల వ్యర్థాలను చుట్టుగుంటలోకి విడుదల చేస్తున్నారు. దీంతో చుట్టుగుంట మురికిగుంటగా



మారింది. ఈ కుంట కట్టపై అక్క గార్ల ఆలయంతో సహా వివిధ రకాల దేవత మూర్తులు కొలువై ఉన్నారు. దేవతామూర్తులకు ఈ కుంటలోని నీటితోనే అభిషేకాలు నిర్వహించేవారు. చుట్టుగుంట నీరు కలుషితం కావడంతో దేవతామూర్తులకు పూజలు చేయలేకపోతున్నారు. ఈ మురికిగుంట నుంచి దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమల బెడద అధికంగా ఉంది. భూగర్భ జలాలు సైతం కలుషితమై తాగడానికి వీలులేని పరిస్థితి నెలకొంది. మురుగు నీరు వలన గ్రామంలోని ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి చుట్టుకుంటను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## విపత్కర పరిస్థితుల్లో ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలి

### అవగాహన కల్పించిన గూడూరు డీఎస్పీ గీతాకుమారి

**వాకాడు, మేజర్‌న్యూస్:** పోలీస్ వారి ఆదేశాలను ఉల్లంఘించి, అవాస్తవమైన, విద్వేష పూరితమైన మెసేజ్లను, ఆడియో, వీడియోలను షేర్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని గూడూరు డిఎస్పి గీతా కుమారి తెలిపారు. తిరుపతి జిల్లా వాకాడు మండలం సముద్ర తీర ప్రాంతాలలో గూడూరు



డిఎస్పి గీతా కుమారి, వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు సుడిగాలి పర్యటన చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ప్రస్తుతం మన దేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా తీర ప్రాంత ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలి, పోలీసువారికి సమాచారం అందించడంలో ప్రజలు సహాయ సహకారాలు చాలా అవసరమన్నారు. ఈ వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందువల్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అంతేకాకుండా వయసు పైబడిన వారు చిన్న పిల్లలు ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయట తిరగరాదని తెలియజేశారు. ఆయా గ్రామాల పెద్దలు, ప్రజలతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి వాటి ద్వారా సమాచారాన్ని నేరుగా పోలీసు వారికి చేరే విధంగా సలహాలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారులు అంశాలపై చర్చించడం తెలియజేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు సిబ్బంది, పూడి మహేంద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని తిన్నెలపూడి గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ డీపీఎం ఆదేశాల మేరకు ఈ రోజు తిన్నెలపూడిలో 5 ప్రధాన పంటల విత్తనాలు, బంకమట్టి, ఘన జీవామృతం బూడిద కలిపి పెల్కాటైజేషన్ చేయడం జరిగింది. 16 రకాల విత్తనాలతో కలిపి పొలంలో పీఎండీఎస్ చల్లించారు. పెల్లటైజేషన్ చేసి చల్లడం వలన భూమి తేమ లేక పోయిన విత్తనం చెడి పోకుండా ఉండి వర్షం పడ్డ వెంటనే మొలక వస్తుంది అని మోడల్ మేకర్ ఐ శ్రీనివాసులు రైతులకు తెలియజేశారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. ప్రతి ఒక్కరు కనీసం 0.50 సెంట్స్ భూమిలో ప్రకృతి వ్యవసాయం చేయాలని వారికి సూచించారు. ప్రతి ఒక్కరు తన పొలం నవధాన్యాలు వేసుకోవాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయంలో ద్రవ జీవామృతంతో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది, పైరు ఏపుగా పెరుగుతుందని వివరించారు. అదే క్రమంలో చీడపీడలను తట్టుకుని వేరు శాతం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులుఅధిక దిగుబడుల కోసం ఎరువులు, క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా వాడుతుండడంతో నేల కలుషితమవుతుందన్నారు. దీంతో దిగుబడులు భారీగా పడిపోతున్నాయని పేర్కొన్నారు. అలా కాకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడం వలన భూమిలో సారం పెరగడంతో పాటు దిగుబడులు కూడా పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వన్ పద్మ ఐసీఆర్పీ శివకుమారి, రైతులు పాల్గొన్నారు.



## ఎన్‌బీకేఆర్‌లో ఘనంగా సృజన 2కే25

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని ఇంజనీరింగ్ కళాశాల ఎన్.బి.కె.ఆర్.ఐ.ఎస్.టిలోని సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగం ఆదర్యంలో జాతీయస్థాయి సదస్సు సృజన- 2కె25ను ఘనంగా నిర్వహించారు. ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసించే విద్యార్థులకు వివిధ రంగాలలో పరిశోధనా పత్రాలనులను సమర్పించే అవకాశాన్ని కల్పించింది. ఈ సదస్సు ప్రారంభోత్సవం జ్యోతి ప్రజ్వలన విద్యార్థులచే ప్రార్థనా గీతాలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా ఎస్‌అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ సి రవీంద్ర రెడ్డి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ బి.రాధాకృష్ణ అధ్యక్షులుగా వ్యవహరించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ సదస్సును నిర్వహించే ఉద్దేశ్యాన్ని వివరించారు. విభాగాధిపతి డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాల కల్పించే అన్ని సదుపాయాలను



సక్రమంగా వినియోగించుకోవాలని తెలుపుతూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సదస్సులో రసాయనశాస్త్రం, భౌతికశాస్త్రం, గణితశాస్త్రం, ఆంగ్ల విభాగంలో పరిశోధనలు, పత్రాలు సమర్పించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు. వివిధ అంశాలను వేరువేరుగా సెమినార్ హాళ్లను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో గణితానికి డాక్టర్ పి.విజయ జ్యోతి, రసాయన శాస్త్రానికి డాక్టర్ ఓ.కామేశ్వర రావు, భౌతిక శాస్త్రానికి డాక్టర్ వై.మాధవ కుమార్, ఆంగ్ల విభాగానికి డాక్టర్ ఎస్.పీటర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన విద్యార్థులు సుమారు 150 పత్రాలు సమర్పించడం జరిగింది. మధ్యాహ్నం జరిగిన ముగింపు సమావేశంలో డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ సి.రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ సదస్సులో పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొనడం హర్షనీయమన్నారు. సదస్సు నిర్వహణ ఏర్పాట్లపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ సదస్సును విజయవంతం చేసిన విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. సదస్సు నిర్వహణలో తమను ప్రోత్సహించిన కళాశాల కరస్పాండెంట్ ఎన్. రామ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చివరిగా డాక్టర్ ఎస్. పీటర్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం గావించారు.

## ఇండియన్ ఆర్మీలో 6వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించా

### మానసిక ఉల్లాసంతో పాటు మెరుగైన విద్యా ప్రమాణాలను అందిస్తున్నాం... వెరిటాస్ సైనిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ శేషారెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఇండియన్ ఆర్మీలో ఇప్పటివరకు తమ వద్ద శిక్షణ తీసుకున్న 6వేల మంది యువతను చేర్పించడం జరిగిందని వెరిటాస్ సైనిక్‌స్కూల్ చైర్మన్ డాక్టర్ బి.శేషారెడ్డి తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శేషారెడ్డి మాట్లాడుతూ 22సంవత్సరాల క్రితం బీఎస్ఆర్ విద్యాసంస్థలను ప్రారంభించడం జరిగిందన్నారు. సుమారు 20,000 మంది విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరిగిందన్నారు. ఏపీ తెలంగాణ రాష్ట్రాలలో మొట్ట మొదటిసారిగా సిబిఎస్ ప్రమాణాలతో మొట్టమొదటిసారిగా ఐదు సంవత్సరాల క్రితం వెరిటాస్ సైనిక్ స్కూల్లో ప్రారంభించడం జరిగిందన్నారు. తమ సైనిక్ స్కూల్లో అత్యున్నత విద్యా ప్రమాణాలతో పాటు శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం మానవీయ విలువలతో కూడిన విద్యను అందించడమే తమ విద్యా సంస్థల లక్ష్యమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సైనిక్ స్కూల్లో అనుసంధానంతో కరికులం ఆక్టివిటీస్ మరియు కాంపిటీషన్స్ సైనిక్ స్కూల్ సొసైటీ నిబంధనలకు లోబడి తరగతులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 50% అడ్మిషన్లను ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్స్ నుండి కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయడం జరుగుతుందన్నారు. దేశానికి సేవ చేసేందుకు అతను ఆర్మీలో ఎన్డీఏ టీఎస్ లాంటి ఉత్తమమైన ఉద్యోగ అవకాశాలను కేవలం 17 సంవత్సరాల వయసులోనే యువతకు కల్పిస్తున్నామన్నారు. వెరిటాస్ సైనిక్ స్కూల్లో చదివిన ప్రతి విద్యార్థి దేశం పట్ల సమాజం పట్ల బాధ్యతగా ఉండేలా ఉపాధ్యాయులు తీర్చి దిద్దుతున్నారని చెప్పారు. అనంతరం వెరిటాస్ సైనిక్ స్కూల్ డైరెక్టర్లు బి శ్రీకర్ రెడ్డి, బి సందీప్ రెడ్డి లు మాట్లాడుతూ వెరిటాస్ సైనిక్ స్కూల్‌ను ప్రారంభించి ఐదు సంవత్సరాలు అవుతుందని, క్రమశిక్షణతో పాటు మెరుగైన విద్యా బోధనలను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా తమ విద్యాసంస్థ పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రత్యేక అత్యుత్తమ ఫలితాలను సాధిస్తోందని పేర్కొన్నారు. కొత్త 22 సంవత్సరాలుగా తమ విద్యాసంస్థల అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, వెరిటాస్ సైనిక్ స్కూల్ పిఆర్ఓ బాబి కూడా పాల్గొన్నారు.



## శ్రీముఖికి ముక్కంటి ప్రసాదాలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ యాంకర్ శ్రీముఖి తిరుమల వెంకటేశ్వర స్వామిని శనివారం దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో తిరుపతి విమానాశ్రయంలో శ్రీముఖి అభిమానులు ఆమెను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెకు శ్రీకాళహస్తీశ్వర స్వామి స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.



## శివయ్య సేవలో మాడుగుల ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని శనివారం విశాఖపట్టణం జిల్లా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు, శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలపై అవగాహన

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రొహిబిషన్ ఎక్సైజ్ తిరుపతి అర్బన్ ఇన్స్పెక్టర్ రామచంద్ర ఆదేశాల మేరకు శనివారం తిరుపతి రుయా హాస్పిటల్ నందు మత్తు వ్యసన నిర్మూలన కేంద్రంలో మద్యపానం, డ్రగ్స్, గంజాయి ఇతరత్రా మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ డాక్టర్ రాసిన వంటి ప్రిస్క్రిప్షన్ కంటే ఎక్కువ మోతాదులో తీసుకుంటే దానికి బానిసలుగా మారి, ఆరోగ్యం పాడవుతుందన్నారు. అంతేకాకుండా కుటుంబం చిన్నభిన్నమై ఆర్థిక సమస్యలతో ఇబ్బందులకు గురవుతారని తెలియజేశారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మత్తు పదార్థాల వ్యసన నిర్మూలన కేంద్రంలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సబ్ ఇన్స్పెక్టర్లు హరికృష్ణ, ధర్మయ్య, చంద్రమౌళి, సుధాకర్ రాజు, శ్రీనివాసులు కార్తీక్, మహేష్, సైకాలజిస్ట్ మురళి తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధురాలికి ఆర్థిక సాయం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్‌కు శశిమ్మ అనే వృద్ధురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని వయోవృద్ధులకు, ఒంటరి మహిళలకు, విభిన్న ప్రతిభావంతులకు, దీర్ఘకాలిక రోగులకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ, ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ పథకం పొందడానికి తనకు వయస్సు మీరడంతో అన్ని అర్హతలు ఉన్నా తన వేలిముద్రలు కానీ, కంటి పాపలు కానీ సరిపోవడంలేదని తెలిపారు. ఇందుకోసం ఆధార్ అప్డేట్ చేయాలంటూ ఆధార్ కేంద్రాలను సంప్రదించిన ప్రయోజనం లేకపోయిందని, వయస్సు మీరడంతో హైదరాబాదు ఆధార్ అప్డేట్‌కు ఆధార్ ప్రధాన కార్యాలయాన్ని సంప్రదించాలని తనకు సూచించినట్టు తెలిపారు. అయితే హైదరాబాదు వెళ్లడానికి స్తోమత లేక, సతమతమవుతున్న తన పరిస్థితిని గుర్తించిన కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు తనకు ఆర్థిక సాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన సాయంతో ఆధార్‌అప్డేట్ చేయించుకుని, ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ పొందడానికి గల అవరోధాలను అధిగమిస్తానని ఆమె తెలిపారు.



## నిరుపేద మహిళలకు సరుకులు పంపిణీ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వినుత కోట ఆదేశాలు మేరకు తొట్టంబేడు మండలం తొట్టంబేడు పంచాయతీ వీర మహిళ దుర్గ తన ఇంటి పక్కన నిస్సహాయ స్థితిలో ఉన్నటువంటి ఒక మహిళకు సహాయం చేయమని వినుత కోటకి విన్నవించుకోవడం జరిగింది, ఇన్చార్జి సూచనలు మేరకు తొట్టంబేడు మండల ఇంచార్జి పేట చంద్రశేఖర్, మండల నాయకులు కలిసి ఒక నెలకు సరిపడా సరుకులు ఇవ్వడం జరిగింది. ఆమె మాట్లాడుతూ సంతోషంతో వినుత కోటకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తొట్టంబేడు మండలం ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, లక్ష్మణ్, మనీ, చందు, రాజా పాల్గొన్నారు.



## భారత్ వికాస్ పరిషత్ ఆంధ్ర రాష్ట్ర తిరుపతి ప్రాంత బాధ్యతలు స్వీకరణ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** శనివారం దక్షిణ క్షేత్ర కార్యదర్శి అయిన ధూళిపాళ పురుషోత్తంశాస్త్రి తిరుపతికి విచ్చేసి వెంకట్రామాపురం నందుగల సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు భారత్ వికాస్ పరిషత్ ఆంధ్రప్రదేశ్ నందు తిరుపతి ప్రాంత అధ్యక్షునిగా డాక్టర్ ఎం.నిరంజన్ బాబుని, కార్యదర్శిగా అవిలాల శ్రీధర్ పిళ్ళై, కోశాధికారిగా సుంకు వేణుగోపాల్‌ని నియమించి వారికి బాధ్యతలు అప్పగించడం జరిగింది. అలాగే తిరుపతి సెవెన్ హిల్స్ శాఖను ప్రారంభించి అధ్యక్షులుగా డాక్టర్ వి.ప్రభాకరన్‌ని, కార్యదర్శిగా డాక్టర్ పేట సుబ్రహ్మణ్యంని, కోశాధికారిగా పృథ్వీరాజ్ వీరికి కూడా బాధ్యతలు అప్పగించడం జరిగింది, అనంతరం అందరి దగ్గర భారత దేశ వికాసానికి నిస్వార్థంగా పాటుపడతామని భారత్ వికాస్ పరిషత్ నియమాలవాలని, సంపర్క్, సహాయోగ్, సంస్కార్, సేవ, సమర్పన్ ఈ ఐదు సిద్ధాంతాలను పాటిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ జాతరలో రమ్యానంద భారతి స్వామి

### గంగమ్మ తల్లికి సారే సమర్పించిన శ్రీశక్తి పీఠం ఆలయ అర్చకులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. దేవాలయం కమిటీ సభ్యుల ఆహ్వానము మేరకు మంత్ర మహేశ్వరి శ్రీశక్తి పీఠాధీశ్వరి రమ్యానంద భారతీ స్వామిని గంగమ్మ జాతర ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి, వజ్రాలు పొదిగిన జాతి కెంపు బంగారు తిలకం, సారె సమర్పించారు. మాతాజీ వారు మాట్లాడుతూ నారీ ఏవ నారాయణీ భక్తుల పాలిట కొంగుబంగారమై, రాక్షస సంహారం చేసిన దేవతలు ఎంతోమంది ఉన్నారు. అందులో తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ స్వయానా కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామికి సోదరి అని ప్రతీతి. తిరుపతి పరిసర ప్రాంతాలను పాలించే పాలేగాళ్ల దుశ్చర్యల నుండి ఆడపడుచులను కాపాడిన తల్లి మన తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లి అని, అమ్మవారికి శ్రీశక్తి పీఠం నుండి ప్రతి సంవత్సరం సారే సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది అని తెలియజేశారు. ప్రధాన అర్చకులు నివసిస్తున్న భవనము ఆధునీకరించడానికి, దేవాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాను అని మాతాజీ వారు తెలియజేశారు. తాతయ్య గుంట గంగమ్మ గుడి కార్య నిర్వహణ అధికారి, సిబ్బంది పూజ్య మాతాజీ వారికి స్వాగతం పలికారు.



## అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత యువజన సమైక్య జాతీయ మహాసభలు తిరుపతిలో తిరుపతిలో జరుగుతాయని. మహాసభలు జయప్రద దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘము నేతల తెలిపారు. వారు శ్రీకాళహస్తి మండలం చెర్లోపల్లి గ్రామంలో యువకులుచే కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. సిపిఐ పార్టీ నియోజకవర్గం కార్యదర్శి జనమల గురవయ్య మాట్లాడుతూ ఈ మహాసభలలో దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని రాష్ట్రాలు యువతీ, యువకులు పాల్గొంటారని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖలలో ఉన్నటువంటి ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇవే కాకుండా దేశంలో ఉన్నటువంటి యువతీ యువకులు విద్యార్థులు సమస్యలపై ఈ మహాసభలలో చర్చలు జరుగుతాయని దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని రాష్ట్రాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి ముని చందు, ఏఐవైఎఫ్ రూరల్ నాయకులు మధు, ఉపేంద్ర, ధనుష్ సాయి, మహేంద్ర, మహేష్, పులిమని, సుకుమార్, ప్రసన్న పాల్గొన్నారు.



## నాటు సారాయి తయారీ చట్ట వ్యతిరేకం.. ప్రజలకు అవగాహన

### శ్రీకాళహస్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ లావణ్య

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ శాఖ ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది ఏర్పేడు మండలం బత్తినయ్య కాలనీలో ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం, గ్రామంలో అక్రమ నాటు సారాయి తయారీ విధానాన్ని నాటుసారా సేవించువారిని పూర్తిగా నిర్మూలించే దిశగా అడుగులు వేయుటకు ఈ కార్యక్రమాలను చేయడం జరిగింది. ఎక్సైజ్ అధికారులు గ్రామస్తులకు అటువంటి అక్రమ నాటు సారాయి గురించి వాటి దుష్ప్రభావాలు గురించి తెలియజేసి తయారీదారులును, సేవించువారిని పూర్తిగా మాన్పించుటకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డి.వాసుదేవ చౌదరి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, తిరుపతి లావణ్య ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ శ్రీకాళహస్తి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్. శ్రీకాళహస్తి. సచివాలయం సిబ్బంది, వీఆర్వో, స్కూల్ హెడ్ మాస్టర్, సర్పంచ్, ఫారెస్ట్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.



# దాయాది దేశంపై విజయం సాధించాలి

## వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఉగ్రవాదులకు అండగా నిలిచిన దాయాది దేశం వాకిస్తాన్ పై భారత సైన్యం విజయం సాధించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు అన్నారు. శనివారం నగరం లోని పొన్నియమ్మన్ కోయిల్ స్ట్రీట్ నందు గల వీరాంజనేయ స్వామి ఆలయంలో బిజెపి సెంట్రల్ మండల అధ్యక్షుడు షణ్ముగం ఆధ్వర్యంలో వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ పాక్ ప్రేరేపిత ఉగ్రవాద మూకలపై భారత జవాన్లు విజయం సాధించాలని, ఎటు వంటి ఆపద జరగకుండా ప్రతి సైనికుడు క్షేమంగా తిరిగి రావాలని కోరుతూ చిత్తూరు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని ఉంచి భారతదేశం విజయం సాధించాలని దేవుని ప్రార్థించినట్లు చెప్పారు. భారత దేశ సరిహద్దు ప్రాంతాల్లో ప్రజలపై పాక్ దాడులకు పాల్పడుతూ, అమాయకులను బలిగొంటోందని విమర్శించారు. ఈ పోరులో భారత్ విజయం సాధించాలని కోరారు. అదేవిధంగా భారత సైన్యానికి భారతదేశం మొత్తం బ్రహ్మ రథం పడుతూ తమంత ఉందామని మనోధైర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, గోకుల్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.






## ఘనంగా నడివీధి గంగమ్మ జాతర నిర్వహణకు ఏర్పాట్లు
### - జాతర నిర్వాహకులు శంకర్

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్** ఈనెల 13, 14 వ తేదీలు చిత్తూరు నగరం లో జరగనున్న గంగ జాతరకు నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శనివారం గంగమ్మను నిలిపేందుకు పందెళ్లు వేయడం బారకెట్లు కట్టడం తోపాటు విద్యుద్దీకరణ తదితర కార్యక్రమాలు ముమ్మరం చేశారు. గత ఏడాది జరిగిన విషయాలను మననం చేసుకొని ప్రజలు అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా తగిన ఏర్పాటు చేస్తున్నారు. చిత్తూరు నగరం లోని కొంగారెడ్డి పల్లె లోని గంగమ్మ జాతరకు 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వాహకులు శంకర ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి తొలి పూజ నిర్వహించేందుకు స్థానిక శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు శంకర్ తెలిపారు. ఎంతో మహిమాన్వితమైన గంగమ్మ అమ్మవారి చల్లని చూపుతో చిత్తూరు అన్ని విధాల సుఖశాంతులతో వర్ధిల్లుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గిరి, అశోక్, వెంకటేష్, మోహన్, మురళి, సురేష్, వినోద్, శివరాజ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో సిజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు
### - ఎంపీ గురుమూర్తి లేఖ - కేంద్ర ఆరోగ్య శాఖ స్పందన



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతిలో సిజీహెచ్‌ఎస్ (సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్) వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి కీలక పురోగతి నమోదైంది. ఎంపీ మద్దిల గురుమూర్తి గత ఏప్రిల్ 4వ తేదీన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఈ లేఖకు స్పందనగా మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో దేశవ్యాప్తంగా కొత్తగా 22 సిజీ హెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించేందుకు కేంద్రం ఇప్పటికే ఆమోదం తెలిపిందని స్పష్టం చేసింది. వీటిలో తిరుపతిలో స్థాపించనున్న వెల్‌నెస్ సెంటర్ కూడా ఒకటిగా పేర్కొంది. తద్వారా తిరుపతిలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు మార్గం సుగమమవుతోంది. తిరుపతిలో సిజీ హెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం నిరంతర కృషి చేస్తున్న ఎంపీకి అదనపు కార్యదర్శి రోలి సింగ్ అభినందనలు తెలిపారు. ఈ క్రమంలో సిబ్బంది నియామకాలకు సంబంధించి వ్యక్తిగత, శిక్షణ విభాగం నుంచి అవసరమైన అనుమతులు ఇప్పటికే మంజూరయ్యాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక, వెల్‌నెస్ సెంటర్ నిర్వహణకు అవసరమైన నిధుల మంజూరుకు సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుబంధ విభాగం అయినటువంటి ప్రభుత్వ ఖర్చులను పర్యవేక్షించడం, సమర్థవంతమైన విధంగా ఖర్చు జరిగేలా చూసే వ్యయ విభాగానికి (డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎక్స్పెండిచర్) ఆర్థిక అనుమతుల కోసం ప్రతిపాదన పంపబడిందని తెలియజేశారు. అయితే, వ్యయ విభాగం ఈ ప్రతిపాదనపై కొన్ని వివరణలు కోరినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో వాటి సమీకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. తిరుపతిలో సిజీహె చ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుక వేగవంతంగా పూర్తి చేయడానికి ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొంది. ఈ ప్రకటన నేపద్యంలో ఎంపీ మాట్లా డుతూ కేవలం విజయవాడ, నెల్లూరు, విశాఖపట్టణం, గుంటూరుకి మాత్రమే పరిమితమైన సిజిహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ తిరుపతిలో ఏర్పాటు వలన దాదాపు 15 వేల మంది కేంద్ర ప్రభుత్వ సంస్థాగత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ పొందినవారు ఉన్నారని వారికి సరైన వైద్యం, రిఫరల్ సౌకర్యాలను పొందేందుకు వారికి సులభతరం అవుతుందన్నారు. ఎంప్యానెల్ సౌకర్యాలలో నమోదు చేసుకున్న సభ్యులందరికీ ఇన్‌పేషెంట్ చికిత్స, ఎంపానెల్డ్ హాస్పిటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్లలో నగదు రహిత చికిత్స అందించబడుతుందని తెలియజేశారు.

## నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు, మజ్జిగ పంపిణీ
### - మజ్జిగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరకు విచ్చేసే భక్తుల కొరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటి సరఫరా కేంద్రాలలో శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఆలయంలో భక్తుల కొరకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు విచ్చేసే భక్తులకు తాగు నీరు, మజ్జిగ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నామని అన్నారు. గంగమ్మ తల్లి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతర, విశ్వరూప దర్శనం రోజు భక్తులు ఎక్కువ సంఖ్యలో రానుండడంతో గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మంగళవారం జాతర రోజు, విశ్వరూప దర్శనం రోజు ఎవరెవరు ఎక్కడ ఉండాలి, ఎంతమంది స్టేజ్ పైన ఉండాలి, తదితర విషయాలపై ఉత్సవ కమిటీ, ఆలయ అధికారులు, పోలీసు అధికారులతో చర్చించామని అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రథమ చికిత్సా కేంద్రం కూడా ఏర్పాటు చేశామని అన్నారు. భక్తులు అమ్మవారిని సంతోషంగా దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని, ఎక్కడా తొందర పడకుండా ఓపిగ్గా అందరూ దర్శనం చేసుకోవాలని భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, డీఎస్పీ భక్తవత్సలం, సూపరింటెండెంట్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఆర్. ఓ. సేతుమాధవ్, ఆలయ ఈవో జయకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ మహాపాత్ర, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.




## 12న కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ
### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఈ నెల 12 వ తేదీన సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉ.9 గం.కల్లా తప్పక హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.




## తాగు నీటి పైపులైకు మరమ్మతులు

**నగరి, మేజర్ న్యూస్:** నగరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆనంద్ కాలనీ నందు తాగు నీరు పైపులైను రంధ్రం పడడంతో గత కొన్ని రోజులుగా నీరు వృథాగా పోతోందన 9 వ తేదీన శుక్రవారం వెలువడిన నేటి దినపత్రిక సూర్య వార్త కు మున్సిపాలిటీ అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టారు మునిసిపల్ అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మీడియా మిత్రులు మున్సిపాలిటీ అధికారులు ధన్యవాదములు తెలిపారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు దొడ్లపల్లి రామచంద్ర, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ, గాలి భానుప్రకాష్, ఆదిరెడ్డి శ్రీనివాస్, ప్రముఖ ఎంటర్టైన్ మెంట్ యాంకర్ శ్రీముఖిలు వేర్వేరుగా స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.



# టీటీడీ ఉద్యోగులకు హెల్మెట్ల పంపిణీ చేసిన చైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల, మేజర్‌న్యూస్: టీటీడీలో పనిచేసే ఉద్యోగులు తరచూ తిరుపతి నుంచి తిరుమల, తిరుమల నుంచి తిరుపతికి అధికంగా ప్రయాణం చేస్తూ వస్తుంటారు. స్థానికంగా క్వార్టర్స్లో నివాసం ఉంటున్న ఉద్యోగులు మినహా మిగిలిన ఉద్యోగులంతా తిరుపతి నుంచి తిరుమలకు వృత్తి రీత్యా ప్రయాణం చేస్తూ వస్తున్నారు. ఇలా కొందరు ఆర్టీసీ బస్సుల ద్వారా తిరుమలకు ప్రయాణం సాగిస్తూ వస్తుంటే మరి కొందరు ద్విచక్రవాహనం వాహనాల ద్వారా తిరుమలకు ప్రయాణం చేస్తుంటారు. ఇలా తిరుమలకు వచ్చే టీటీడీ ఉద్యోగుల కోసం టీటీడీ భద్రత కారణాల దృష్ట్యా హెల్మెట్ వితరణ చేయాలని టీటీడీ నిర్ణయించింది. దీంతో జలాది రఘురామ్, ఢిల్లీకి చెందిన కేసీఎన్ హెల్మెట్ల తయారీ సంస్థ అధినేత నవీన్ ముందుకు వచ్చారు. దీంతో శనివారం ఉదయం టీటీడీ ఉద్యోగులకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తిరుమలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో హెల్మెట్లు పంపిణీ చేశారు. తిరుమల నుండి తిరుపతికి వచ్చే టీటీడీ ఉద్యోగులకు ప్రయాణ సమయంలో భద్రత కల్పించడంలో భాగంగా హెల్మెట్లు పంపిణీ చేయాలని నిర్ణయించామని చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఉద్యోగులకు హెల్మెట్లు పంపిణీ చేసేందుకు గుంటూరుకు చెందిన శ్రీ జలాది రఘురామ్, ఢిల్లీకి చెందిన కేసీఎన్ హెల్మెట్ల తయారీ సంస్థ అధినేత శ్రీ నవీన్ ముందుకు వచ్చారని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతగా సుమారు రూ.5 లక్షలు విలువైన 555 హెల్మెట్లు విరాళంగా ఇచ్చారని చెప్పారు. 15 రోజుల్లో మరో 500 హెల్మెట్లు విరాళంగా ఇస్తారని చెప్పారు. వీటిని పరిశీలించి బాగున్నాయని తెలిపితే మరో ఐదు వేల హెల్మెట్లు అందిస్తారని తెలియజేశారు.





## గంగమ్మకు వజ్రాలు పొదిగిన తిలకం బహూకరణ

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర అంగరంగ వైభవం గా జరుగుతుంది.. శనివారం ఉదయం అమ్మవారికి మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి శ్రీ రమ్యానంద భారతి స్వామినీ పసుపు కుంకుమ పట్టు వస్త్రాలతో కూడిన సారేను అందజేశారు. ఆలయం వద్దకు చేరుకున్న స్వామినికి ఆలయ ఈవో జయకుమార్ ఆధ్వర్యంలో అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం రమ్యానంద భారతి స్వామినీ గంగమ్మను దర్శించుకున్నారు. అనంతరం రెండు లక్షలు విలువగల కెంపు, వజ్రాలతో కూడిన తిలకాన్ని అమ్మవారికి బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులు కోరిన కోర్కెలను నోసంగతూ భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజల్లుతున్న తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న మన సైనికులకు గంగమ్మ ఆశీస్సులు మెండుగా ఉండాలని ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం వాటిల్లకూడదని, మన సైనికులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

## అమరవీరునికి నివాళులు

పుంగనూరు మేజర్‌న్యూస్: పట్టణంలో పలుచోట్ల అన్ని పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం పట్ట గుండ్లపల్లి గ్రామానికి చెందిన భారత సైనికుడు పాకిస్తాన్ కాల్పుల్లో వీర మరణం పొందిన మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



## కుప్పం జాతరకు రావాలని టిటిడి చైర్మన్‌కు ఆహ్వానం

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ జాతరకు విచ్చేయాలని కోరుతూ టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడుకు టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం తో కలిసి పూజారులు అందించారు. శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం ఆలయ కమిటీ తరపున చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ నెల 14-21 తేదీల మధ్య జాతర జరుగుతుందని తప్పక విచ్చేయాలని వారుకోరారు. ఈ సందర్భంగా చైర్మన్ వేదపండితులు సోమశేఖర్ శాస్త్రి వేద మంత్రాలతో ఆశీర్వదించి అమ్మవారి ప్రసాదాలు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు ఆలయ పూజారులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో శాంతి భద్రతలు పరిరక్షించండి

**– ఎస్పీ విష్ణువర్ధన్ రాజును కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**సత్యవేడు మేజర్ న్యూస్:** నారాయణవరం మండలంలో ప్రసిద్ధి చెందిన కైలాసనాథ కోన లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. శనివారం సాయంత్రం తిరుపతిలోని ఎస్పీ కార్యాలయానికి చేరుకొని ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. కైలాసనాథ కోన గొప్ప పర్యాటక కేంద్రం కావడం, ఏడాది పొడవునా జలపాతం అందంగా దర్శనమివ్వడం తో రోజురోజుకు పర్యాటకుల తాకిడి పెరుగుతుందన్నారు. ఈ ప్రాంతానికి మన రాష్ట్రం తో పాటు తమిళనాడు నుండి భారీగా పర్యాటకులు వస్తుంటారన్నారు. పర్యాటకులలో కొంతమంది యువకులు మద్యం సేవించి తరచూ అలజడి సృష్టిస్తున్నారంటూ ఫిర్యాదులు అందుతున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రధానంగా మహిళా పర్యాటకులకు భద్రత కల్పించడంలో భాగంగా కైలాసనాథ కోనలో పోలీసు ఔట్ పోస్ట్ తప్పనిసరి అవసరం ఏర్పడిందని ఎస్పీకి ఎమ్మెల్యే వివరించారు. పై సమస్యలను దృష్టిలో ఉంచుకొని కైలాసనాథ కోనలో తప్పక పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అలాగే సత్యవేడు నియోజకవర్గం తమిళనాడు సరిహద్దు ప్రాంతంగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, శాంతిభద్రతలు పరిరక్షించాలని ఆయన ఎస్పీని కోరారు. తన విజ్ఞప్తులకు ఎస్పీ హర్షవర్ధన్ రాజు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు.



# రేణిగుంట ఎయిర్ పోర్ట్‌లో మాక్ డ్రిల్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ .హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రేణిగుంట పాత ఎయిర్ పోర్ట్ లో ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ భూమి నాదస్రీ రవిమనోహరాచారి అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో మాక్ డ్రిల్ ను శనివారం నిర్వ హించారు ,120 మంది సిబ్బందితో కలిసి అనుకోకుండా ఎయిర్ పోర్ట్ లో టెర్రరిస్టు వస్తే వారిని ఎలా ఎదుర్కోవాలో అనేదానిపై మాక్ డ్రీల్ నిర్వహించారు. ఇద్దరు టెర్రరిస్టులు ఎయిర్ పోర్ట్ లోకి ప్రవేశించి విచ్చలవిడిగా కాల్పులు జరిపితే ఎలా ఉంటుందో కళ్ళకు కట్టినట్లు మాక్ డ్రిల్ లో సిబ్బంది చూపించారు. ఒక్కరిగా ఎయిర్ పోర్ట్ లోకి ప్రవేశించి కాల్పులు జరిపారు. అయితే ఎం జరుగుతుందో అర్ధకాని పరిస్థితి లో పబ్లిక్, ఎవరు వచ్చారో గందరగోళం పరిస్థితి లో ఎయిర్ పోర్ట్ సిబ్బంది ఉన్నారు. వెంటనే ఎయిర్ పోర్ట్ లో సిఆర్పీఎఫ బలగాలు, సిసి కెమెరాలు ద్వారా ఎంత మంది టెర్రరిస్టులు వచ్చారు అనేదాని పై అవగాహనకు వచ్చిన తరువాత ఆపరేషన్ మొదలు పెట్టారు. టెర్రరిస్టులను సీఆర్పీఎఫ్ బలగాలు ప్రణాళిక బద్దంగా అంతం చేసిన విధానాన్ని ఎయిర్ పోర్ట్ లో ప్రజలకు కళ్ళకు కట్టినట్లు అధికారులు చూపించారు. ఒక్కవేళ టెర్రరిస్టులు ఎయిర్ పోర్ట్ లోకి ప్రవేశిస్తే.. అంతం చేస్తామని దీటుగా సీఆర్పీఎఫ్ బలగాలు మాక్ డ్రిల్ చేసి



చూపించారు. ప్రజల రక్షణ కోసం సీఆర్పీఎఫ్ బలగాలకు మేము తోడుగా అంటు పోలీస్ సిబ్బంది తోపాటు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో ఎయిర్ పోర్ట్ అంతా జల్లిడి పట్టారు. అనుమానిత బ్యాగులను పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా అనుమానంగా కనిపిస్తే... వెంటనే అదుపులోకి తీసుకుని వారి విచారించారు. ఈకార్యక్రమం లో శిరీష డీఎస్పీ ఇంటలిజెన్స్ కే.బహదూర్ సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, రాజేంద్రప్రసాద్ సిఎస్ఓ శ్రీనివాసరావు రేణిగుంట డిఎస్పీ రవీంద్రనాథ్ రెడ్డి డి.ఎస్.పి ఏ.ఆర్చం ద్రశేఖర్ డిఎస్పి ఏఆర్ శ్రీకాంత్ రెడ్డి ఏర్పేడు సిఐ మంజునాథ్ రెడ్డి, గాజుల మన్యం సిఐ బాబా , బీడీ టీమ్ వారు వివిధ విమానాల శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బందిపాల్గొన్నారు.












## జాతరలో శాంతి భద్రతలు పరిరక్షణకు చర్యలు తీసుకోండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం బీపీ అగ్రహారంలో సంవత్సరం నిర్వహించే శ్రీ కాళహస్తి పట్టణం బిపి అగ్రహారం గంగమ్మ జాతరలో అనవాయితీగా కొనసాగే పూర్వపు అచారాలకు ఎటువంటి అటంకాలు లేకుండా చూడాలని శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి కి జాతర కమిటీ సభ్యులు విన్నవించారు. ఆ మేరకు శనివారం డీఎస్పీని కలిసి రాతపూర్వకంగా వినతిపత్రం అందించారు. మే నెల 13, 14 తేదీలలో గంగమ్మ జాతర జరుగుతుందని తెలిపారు. పూర్వకాలం నుంచి కూడా కొనసాగుతూ వస్తున్న సాంప్రదాయాన్ని కొంత మంది అడ్డకోవాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో గంగ జాతరను నిర్వహణ కోసం అనవాయితీగా వస్తున్న అచారాలకు భంగం కలుగకుండా చూడాలని కోరారు. జాతర సందర్భంగా ఎటువంటి వివాదాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని విన్నవించారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఎస్పీ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ కమిటీ సభ్యులు, పలువురు బీపీ అగ్రహారం వాసులు, యువత పాల్గొన్నారు.

## మద్యం మత్తులో పెట్రోల్ తాగిన మందుబాబు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన ఓ వ్యక్తి మద్యం మత్తులో ఇంట్లో బాటిల్‌లో ఉన్న పెట్రోల్‌ను మద్యంగా భావించి సేవించాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి మందు బాబును పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

## అమెరికాలో గ్రాడ్యుయేషన్ పట్టా పొందిన జ్యోతి కృష్ణ



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు మండలం నెల్లేపల్లికి చెందిన జ్యోతి కృష్ణ అమెరికాలోని టాప్ యూనివర్సిటీలో ఎమ్మెస్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతికృష్ణను జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు అభినంద నలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతి కృష్ణ తండ్రి తెలుగుదేశం పార్టీ యాదవ సాధికారత జిల్లా అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ తన కుమారుడు జ్యోతి కృష్ణ చిన్న వయస్సు నుండి చదువు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత విద్య కోసం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అమెరికాలోని టాప్ యూనివర్సిటీ మిచిగాన్ యూనివర్సిటీలో చేరడం జరిగింది అన్నారు. జ్యోతి కృష్ణ ప్రస్తుతం మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జ్యోతి కృష్ణను ఇంజనీరింగ్ పూర్తి చేసిన సందర్భంగా మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. గంగాధర నెల్లూరు మండలం నెల్లెపల్లి గ్రామంలో శ్రీధర్ యాదవ్ కుమారుడిని అభినందించి స్వీట్లు పంచిపెట్టి సంబరంలో జరుపుకున్నారు.

## యుద్ధం విజయవంతం కావాలని బీజేపీ నేతల పూజలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడిలో అమాయకులైన 26 మంది భారతీయ హిందువులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదులు అకృత్యాలకు దీటుగా, మన భారత దేశం ప్రధాని నరేంద్ర మోడీ భారత ప్రభుత్వం మే 7 వతేదీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ద్వారా 100 మంది ఉగ్రవాదులను హతమార్చడం జరిగింది. యుద్ధంలో విజయవంతం కావాలని, భారతీయ సైనికులు, దేశ సరిహద్దు గ్రామాలు ప్రజలు భారతదేశ మొత్తం క్షేమంగా ఉండాలని శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న శ్రీ విఘ్నేశ్వరుని దేవాలయంలో పూజలు జరిపించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కండ్రిగ ఉమా, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఉమాసింగ్, స్థానిక ప్రజలతో భాగస్వాములై పూజలను నిర్వహించారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రొహిబిషన్ ఎక్సైజ్ తిరుపతి రూరల్ ఇన్స్పెక్టర్ నరసానాయుడు శనివారం తిరుపతి రూరల్ మండలం గొల్లపల్లి సిద్ధార్థ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుకి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, మత్తు పదార్థాలు అయినటువంటి, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు, వాటికి అలవాటు పడి ఆరోగ్యం పాడు చేసుకోకూడదని, ముఖ్యంగా మత్తు పదార్థాలకు అలవాటు పడితే కుటుంబం విచ్ఛినమవుతుందని, ఆర్థికంగా నష్టపోతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ ఎక్సైజ్ , ప్రొహిబిషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ముగింపు

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరులోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు శనివారంతో ముగిశాయి. ఐదు జిల్లాలు అనగా చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, సత్య సాయి, వైయస్సార్ జిల్లాల నుండి మొత్తం కె 5 క్రికెట్ టీములు ఈ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో పాల్గొన్నాయి. 8వ తేదీ గురువారం, శుక్రవారం, శనివారం లలో మదర్ థెరిసా సీబీఎస్సీ స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరము, పాలిటెక్నిక్ లో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఈ పోటీలలో విజేతలుగా మొదటి స్థానంలోనూ వైయస్సార్ జిల్లా వేంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రెండవ స్థానంలోనూ విజేతలుగా నిలిచారు. మొదటి స్థానం సాధించిన టీముకు 20,వేలు రూపాయలు,



రెండవ స్థానంలో నిలిచిన టీం కు 15,వేలు నగదు బహుమతిగా కళాశాల యాజమాన్యం వారు అందించారు. విజేతలుగా నిలిచిన టీములకు కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం.ఆర్ సునీల్, అడ్వైజర్ డాక్టర్ రాజేందర్రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ కాంత్ రెడ్డి, ఆర్గనైజర్లు కృష్ణారెడ్డి, శ్రీరామమూర్తి, లోకేష్, అధ్యాపకులు అభినందించారు.

## తాటి చెట్టుపై నుంచి పడి బీటెక్ విద్యార్థి మృతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తాటి చెట్టు పై నుంచి పడి బిటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన చంద్రగిరి పట్టణం,కోట గ్రామంలో చోటుచేసుకుంది.



స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. చంద్రగిరి పట్టణం కోట గ్రామంలోని సిద్దయ్య కుమారుడు మోహన్ సాయి(24)అనే బీటెక్ చదివే విద్యార్థి తాటికాయలు కోసేందుకు తల్లి తండ్రి నిచ్చెన పట్టుకోవడంతో చెట్టు ఎక్కే సమయంలో జారి పడడంతో ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయాలు కావడంతో 108కు సమాచారం అందించారు. 108 వాహనంలో చంద్రగిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయాకు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చేతికొచ్చిన కుమారుడు తమ ముందే ప్రమాదంలో గాయపడి మృతి చెందడంతో కుటుంబం దుఃఖ సాగరంలో మునిగిపోయింది.

## ఎల్లమ్మ కు తెదేపా నాయకుల ఘన నివాళి

**సత్యవేడు మేజర్‌న్యూస్:** సత్యవేడు తెలుగుదేశం పార్టీ విజయ పరంపరలో కీలక భూమిక పోషించినటు వంటి దివంగత నేత నటరాజ పిళ్ళై సతీమణి, సీనియర్ నాయకులు భాషా, తిరునీలకంఠ ల మాతృమూర్తి ఎల్లమ్మ(70) పార్థీవ దేహానికి తెదేపా నాయకులు, సత్యవేడు పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, కో ఆర్డినేటర్ శ్రీపతి బాబు, పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపం తెలిపారు.సత్యవేడు గ్రామానికి పెద్ద దిక్కుగా ఉన్నటువంటి కుటుంబంలో ఊహించని విషాదం నెలకొనడం చాలా భాధాకరం అని, తమ ఇంటికి వచ్చే నాయకులు, కార్యకర్తలకు పెద్దమ్మగా భోజనం పెట్టి యోగ క్షేమాలను అడిగి తెలుసుకునే పెద్ద దిక్కును కోల్పోయామని శోకతప్త హృదయాలతో వారు కొనియాడారు.చంద్రశేఖర్ నాయుడు, శ్రీపతిబాబు ల వెంట మండప అధ్యక్ష్యుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మల్లి నాయుడు,నాయకులు కార్య కర్తలు సంతాపం తెలియజేశారు.



# సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

**కెవిబి పురం, మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలో ఈనెల 8, 9, 10వ తేదీలలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేసాలు జయప్రదం చేయవలసిందిగా తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి జనార్ధన్ మరియు సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దాసరి జనార్ధన్, మెలుగు రమేష్ మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు తిరుపతి నగరంలోని కచ్చపి ఆడిటోరియంలో గురువారం నాడు సాయంత్రం 04:30 గంటకు జరగబోయే సిపిఎం రాష్ట్ర కమిటీ




సమావేశంలో ఆ పార్టీ జాతీయ అఖిల భారత కార్యదర్శి ఏంఏ బేబీ, పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హాజరవుతారని తెలిపారు. అంతకుమునుపు సాయంత్రం 3:30 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ నుండి కచ్చపి ఆడిటోరియం వరకు నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈ మహాసభలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో నెలకొన్న సమస్యలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పేదల అభ్యున్నతి మోడీ ప్రభుత్వం పాటుపడడం లేదని కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే లాభాలు తెచ్చి పెట్టేలా పని చేస్తున్నారని వెల్లడించారు. అన్ని రంగాల్లో మోడీ ప్రభుత్వం విఫలమైందని గుర్తు చేశారు. ముఖ్యంగా ఉద్యోగ కార్మిక వర్గాన్ని తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. భారత్-పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో శాంతియుతంగా సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభను జయప్రదం చేయవలసిందిగా సత్యవేడు నియోజకవర్గ సిపిఎం శ్రేణులకు స్థానికులకు పిలుపునిచ్చారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంలో 18 మంది శస్త్ర చికిత్సలకు ఎంపిక

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుప్పం అర్బన్ పి ఈ ఎస్ ఆస్పత్రిలో శనివారం పిఈఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక కంటి సమస్యలు బాధపడుతున్న వారు వంద మందికి పైగా పాల్గొన్నారు.ప్రతి నెల రెండవ శనివారం నాడు లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ అడ్వైజర్ డా.ఎ. మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారు తమ నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో పాల్గొని ఉచిత వైద్యాన్ని అందుకుంటున్నారని, ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు నిర్వహించి ఎవరైనా కంటి శస్త్ర చికిత్సకు అర్హులు అయితే వారికి అధునాతన సాంకేతికతో పిఈ ఎస్ ఆసుపత్రి నందు చికిత్సను అందిస్తారని ఆయన తెలిపారు.వైద్య శిబిరంలో పాల్గొన్న




వందమందిలో 18 మంది శస్త్ర చికిత్సకు వైద్యులు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. వైద్య సేవలో పాల్గొన్న వారికి ఈశ్వరం సోమశేఖర్ శాస్త్రి కుటుంబ సభ్యులు భోజన ఏర్పాట్లు చేసినారు. వారి కుటుంబ సభ్యులను లయన్స్ క్లబ్ డైరెక్టర్ సెల్వం అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శివ తేవర్, డా. కృష్ణమూర్తి, శివ ప్రసాద్, అనిల్, పి ఆర్ ఓ ధనశేఖర్, విజయ్, సిబంది పాల్గొన్నారు.

## శ్రీహరికోటలో భద్రతా చర్యలపై మాక్ డ్రిల్



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల కొనసాగుతున్న నేపథ్యంలో ఇస్రో కేంద్రాల్లో భద్రతను మరింత బలోపేతం చేయాలని ఇస్రో అధికారులు నిర్నయించారు. ఇందులో భాగంగా శనివారం శ్రీ హరి కోట లోని సతీష్ థావన్ స్పేస్ సెంటర్. (షార్)లో మాక్ డ్రిల్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సి.ఐ.ఎస్.యఫ్. డిఐ.జి. సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మాక్ డ్రిల్‌లో సి ఐ.ఎస్.యఫ్. క్విక్ రెస్పాన్స్ టిం. మరియు. స్టేట్ పోరీస్, సి ఐ.ఎస్. యఫ్.సీనియర్ కమాండెంట్ సంజిత్ కుమార్, అసిస్టెంట్ కమాండెంట్లు నిధి, సంచిత్, సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి కృష్ణ, ఎస్.ఐ. శ్రీకాంత్,ఐబి. అధికారి చిరాగ్, మరియు మెరైన అధికారులు భద్రతా చర్యలను సమీక్షించారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కోదండ పని మొదలియార్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, ముఖ్య కార్య కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయుడు యాదవ్, కృష్ణ స్వామి రాజు, సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా పివి రావు జయంతి



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** మాల మహానాడు వ్యవస్థాపకులు డాక్టర్ పివి రావు 76వ జయంతి వేడుకలు శనివారం పెద్దపంజాణి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపంజాణి మండల మాల మహానాడు అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పివి రావు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ ఐఏఎస్ పదవికి రాజీనామా చేసి మాలల ఐక్యత మరియు మాలల చైతన్యం కోసం అనేక పోరాటాలు చేసి, వివిధ సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని మాలల ఐక్యత కోసం పివి రావు చేసిన కృషిని ఈ సందర్భంగా వివరించారు. పివి రావు అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓదోటి రెడ్డప్ప, దాసనంపల్లి శివయ్య,మీసాల జయప్ప పెద్దపంజాణి తిప్పయ్య,కేశవులు సుబ్రహ్మణ్యం, నాగరాజ,రంగప్ప, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యాచకుడు మృతి

### అంత్యక్రియలు నిర్వహించిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని రంగబాబు సర్కిల్ వద్ద ఓ యాచకుడు శుక్రవారం అనారోగంతో ఇబ్బంది పడుతుండగా స్థానికులు 108 ద్వారా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం విషమం కావడంతో శనివారం మృతి చెందగా పలమనేరు సి.ఐ. నరసింహ రాజు సూచనల మేరకు ఆ శవానికి శనివారం గాంధీనగర్ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఇందులో హెల్పింగ్ హ్యాండ్స్ శివ,శక్తి ప్రసాద్, మురుగ, హరి తదితరులు పాల్గొన్నారన్నారు.



## భారత సైన్యానికి మద్దతుగా ప్రదర్శన

**పలమనేరు మేజర్ న్యూస్:** భారత సైన్యానికి,ప్రభుత్వానికి మద్దతుగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో జాతీయ జెండాలు చేతబట్టి ప్రదర్శన నిర్వహించారు. శనివారం కళామందిరం నుండి జాతీయ రహదారి వరకు ప్రదర్శన నిర్వహించి జాతీయ రహదారిలో మానవహారం ఏర్పాటు చేసి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు మాట్లాడుతూ... శాంతికాముకమైన భారతదేశం ఇతరులు కవ్విస్తే మాత్రం ఐక్యంగా ప్రతీకారం తీర్చుకుంటుందన్నారు. సంస్థ కార్యదర్శి పుష్ప,గుణశేఖర్, సీతారామయ్య,నరేంద్రబాబు భార్గవి, దేవేంద్ర,నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



# సాగరమాల జాతీయ రహదారి బాధిత రైతులకు పరిహారం చెల్లించాలి

### - సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సాగరమాల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించడం తోపాటు సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ రైతులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. శనివారం నాయుడుపేట మండలంలోని కాపులూరు వద్ద నిర్మాణంలో ఉన్న సాగరమాల జాతీయ రహదారిపై బాధిత రైతులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సాగరమాల జాతీయ రహదారి భూముల సేకరణ సందర్భంగా అధికారులు భూములు కోల్పోయిన ప్రతి రైతుకు వెంటనే నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సాగరమాల జాతీయ రహదారి నిర్మాణం పూర్తి కావస్తున్న తమకు నష్టపరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామ పరిధిలో 24 మంది రైతులు ద్వారా 10 ఎకరాల 30 సెంట్లు భూమిను జాతీయ రహదారి నిర్మాణం కోసం అధికారులు సేకరించారని తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణ సందర్భంగా కోత దశలో ఉన్న పంటలను సైతం నిర్మాణదారులు ధ్వంసం చేయడంతో తమ నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పొన్నగంటి గోవర్ధన్ 75 సెంట్లు, ఆమూరు అన్నపూర్ణమ్మ 75 సెంట్లు, సాలాపతి కృష్ణయ్య కుటుంబ సభ్యులకు సంబంధించి మూడు ఎకరాలు, అంగలగుంట అశోక్ 50 సెంట్లు, కే గంగయ్య 50 సెంట్లు, మానంబాక శ్రీరాములు 50 సెంట్లు, గోనెపల్లి వెంకటస్వామి 50 సెంట్లు, దుప్పల వెంకటేశ్వర్లు 75 సెంట్లు, పొన్నగంటి పాపమ్మ ఒక ఎకరా,పొనగంటి సులోచన 50 సెంట్లు, గోనుపల్లి ఆదయ్య 50 సెంట్లు భూమి తో పాటు 24 మంది రైతులు 10 ఎకరాల 30 సెంట్లు భూములను సాగరమాల జాతీయ రహదారి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి తమకు నష్టపరిహారం చెల్లించడంతోపాటు సాగరమాల జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు.




## కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ

**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు సాధించారని కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. బిఎస్సీ (ఎంపిజీ) నందు జి.భవాని- 9.30 పాయింట్స్, ఎం.అర్చన 9.02 పాయింట్స్, బిబిఏ నందు జీ.వర్ష -9.02 పాయింట్స్, ఎం.ప్రతిక్ష -9.0 పాయింట్స్, బీకాం( సీఏ )నందు పి.నిత్యలక్ష్మీ -8.91 పాయింట్స్, బీ.పీ దివ్యశ్రీ - 8.92 పాయింట్స్, ఎల్.గుణవతి - 8.47 పాయింట్స్, బిఎస్సి (బిజెడ్సి) నందు ఎస్.విగ్నేష్ - 8.92 పాయింట్స్, కే.ప్రవళిక- 8.63 పాయింట్స్ మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారని తెలిపారు. అదేవిధంగా ఫిజిక్స్లో 8 మంది విద్యార్థులు 10కి 10 పాయింట్లు, స్టాటస్టిక్స్ లో ముగ్గురు విద్యార్థులు 10కి 10 పాయింట్లు, కాస్ట్ కంట్రోల్ టెక్నికల్స్‌లో ముగ్గురు విద్యార్థులు 10కి 10 పాయింట్స్, మ్యాథ్స్ లో ఇద్దరు విద్యార్థులు 10 కి 10 పాయింట్స్, మేనేజ్మెంట్ అకౌంట్లో ఒకరు పదికి పది పాయింట్స్ మార్కులు సాధించాలని తెలిపారు. ఈ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.సుధారాణి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





G Kusuma B.Com(9.15) D Karishma Taj BCom(9.25) V.S. ASWINI BSC(9.16) K ROHINI BSC(9.16) B CHANDU B.B.A(9.03) S Maheen B.B.A(9.17)

## మదర్ థెరిసా విద్యార్థుల ప్రభంజనం

**పలమనేరు మేజర్‌న్యూస్:** 2025 మే 10వ తేదీన విడుదలైన ఎస్ వి యూనివర్సిటీ ఐదవ సెమిస్టర్ ఫలితాలలో మదర్ థెరీసా కళాశాల విద్యార్థులు బీకాం నందు డి. కరిష్మా తాజ్(9.25)వి వసంత కుమార్(9.19)జి. కుసుమ(9.15) బి బి ఏ నందు ఎస్. మహీన్( 9.17) బి. చందు(9.03) బి ఎస్ సి నందు కె. రోహిణి( 9.16) వి.ఎస్. అశ్విని( 9.16) ఎస్. సాజిదా బేగం(9.13) ఎస్.వర్షిత(9.02) ఏ.విష్ణు (9.01) బి సి ఎ నందు ఏ. తనుజ( 9.12) శ్రావణి(8.93) జి ఎస్ జి పి ఏ సాధించి కళాశాల స్థాయిలో టాపర్స్ గా నిలిచారు. బీకాం, బి బి ఏ, బీఎస్సీ, బి సి ఎ, మూడవ సంవత్సరం ఐదవ సెమిస్టర్ నందు 265 డిస్టింక్షన్లు 75 ప్రథమ శ్రేణి నందు ఉత్తీర్ణులైనరని కళాశాల ప్రిన్సిపల్ ఎస్. మధుసూదనరావు తెలిపారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపకులను కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం. సునీల్, అడ్వైజర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, వారిని అభినందించారు.

## రూ.5లక్షల ఇన్సూరెన్స్ మంజూరు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశాలు మేరకు శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం రాజుల పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మధు ప్రమా దవశాత్తు మరణించడంతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉం డడంతో ప్రమాద బీమా ఐదు లక్షలు రూపాయలను వారి కు టుం బానికి చెందిన మల్లీశ్వరమ్మకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డివారి గురవారెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు నైనారు పున్నారావు. ఎక్స్ ఏఎం సి చైర్మన్ చెంచయ్య నాయుడు, యూనిట్ ఇంచార్జ్ చంద్ర శేఖర్ గురప్ప నాయుడు జగదీష్ నాయుడు మురగయ్య శేషం నాయుడు వెంకయ్య అందించారు.

## ఎం వి ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల

**పలమనేరు మేజర్‌న్యూస్:** గంగవరం మండలం, సాయినగర్, నందు గల ఎం వి ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం వెలువడిన శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షా ఫలితాల నందు పలమనేరు పట్టణంలోనే అత్యధిక మార్కులు ( జిపిఏ ) సాధించారు. బిఎస్సి నందు పి. హాసిని 9.75, వి. గౌతమి 9.3, వై.పావని 9.2, బి జెడ్ సి నందు ఎం. అఫ్నాజ్ 9.20, వి. లావణ్య 9.10, %ూ%. రూప 8.9, బి బి ఏ నందు కే. హారిక 9.2, ఈ. మధురవాణి 9.0, జి తేజశ్విని 8.82, . %దీ.జశీఎ% నందు బీ. రోహిణి 9.1 %ూ%.సమీనా 9.0 , యు. సీమ 8.82 జిపిఏ లతో పలమనేరు పట్టణంలో అత్యధిక జిపిఏ లు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మార్కుల సాధనకు తోడ్పడిన అధ్యాపక బృందాన్ని ఎం.వీ. ఆర్ డిగ్రీ కళాశాల కరెస్టాండెంట్ ఎం.వీ.ఆర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధ, అభినందించారు. కళాశాల మొత్తం మీద 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్దకార్వేటి నగరం చెందిన పావులూరు దీనా కుమారి మునికృష్ణ వారి పుత్రిక తపస్విని జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



# గంగమ్మకు టీటీడీ తరపున సారె సమర్పణ

(మొదటిపేజీ తరువాయి)

ఆలయం అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని, ఇదే సహకారాన్ని భవిష్యత్తులో అందిస్తామన్నారు. టీటీడీ ఈఓ మాట్లాడుతూ, ప్రతి ఏటా చైత్ర మాసంలో జాతర సందర్భంగా నాలుగో రోజున అమ్మవారికి టిటిడి సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. రూ.60 లక్షలతో గంగమ్మ జాతరకు ఏర్పాట్లు చేశామని, రూ.3.50కోట్లతో పలు అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. తిరుపతి పరిసర ప్రాంతాలతో పాటు తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి భక్తులు గంగమ్మ తల్లిని దర్శించుకుంటున్నారని తెలిపారు.

అనంతరం గోవిందరాజస్వామి, పార్థసారధి స్వామి, గోదాదేవి, కల్యాణ వేంకటేశ్వర స్వామి వారిని టిటిడి ఈఓ దర్శించు కున్నారు. ముందుగా తాతయ్య గుంట గంగమ్మ ఆలయానికి టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు, టిటిడి ఈవో జె శ్యామల రావు దంపతులు చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ అధికారులు వారికి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జి. భానుప్రకాష్ రెడ్డి, శాంతారామ్, డిప్యూటీ ఈఓలు విఆర్ శాంతి, లోకనాథం, వీజీఓ సదాలక్ష్మి, ఏఈఓ మునికృష్ణా రెడ్డి, సూపరింటెం డెంట్‌లు చిరంజీవి, శేషగిరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, ఏవీఎస్వో సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.











## పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలకు
# శాస్త్రోక్తంగా అంకురార్పణ

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొనవచ్చు. ఈ ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం చేపడతారు. అలాగే రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మే 12వ తేదీ ఉదయం 9.45గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాబుస్వామి, డిప్యూటీ ఈఓ గోవింద రాజన్, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.



# శుద్ధజలమా... మాయా జాలమా..?

(మొదటిపేజీ తరువాయి)

ఇటు పల్లె టూళ్ళలో కూడా ఈ అధికారులు వీటి మీద ప్రత్యేక దృష్టి పెట్టడం లేదు.

**ఆర్వో ప్లాంట్ తాగునీరు..!** అవసరాలకు తగ్గట్టుగా కొత్త వ్యాపారాలకు అనుగుణంగా ఊరు వాడలా అధిక సంఖ్యలో పుట్టుకొస్తూనే ఉంటాయి. అందులో మినరల్ వాటర్ పేరిట ప్రస్తుతం ఆర్వో వాటర్ అమ్మ కాలు మంచి వ్యాపారంగా మారింది. మార్కెట్లోకి ఎన్నో కంపెనీ ఆర్వో యంత్రాలు తక్కువ ధరకే లభిస్తున్నాయి. దాంతో పల్లెల్లోనూ ఆర్వో ప్లాంట్లు ఇబ్బడిముబ్బడిగా వెలిశాయి. మార్కెట్లోకి వాటర్ ప్యూరిఫైర్లు కూడా ఎన్నో కంపెనీలు వచ్చేశాయి. తక్కువ ధరకే చాలా వాటర్ ప్యూరిఫైర్లు వచ్చేస్తున్నాయి. ఈ ప్యూరిఫైర్లు ఎంతవరకు నీటిని శుద్ధి చేస్తున్నాయి. నాణ్యత అంశాలను తెలుసుకోకుండానే తక్కువ ధరకే వస్తున్న ప్యూరిఫైర్లను ఇళ్లల్లో ఏర్పాటు చేసుకుని సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు వినియోగ దారులు



**వాల్టా చట్టానికి తూట్లు...** వాల్టా చట్టం ప్రకారం కొత్తగా బోరు వేసుకోవాలంటే రెవెన్యూ అధికారుల నుంచి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. దరఖాస్తు చేశాక పరిశీలన చేసి నీటి లభ్యతను బట్టి బోరు వేయడానికి అనుమతి ఇస్తారు. కానీ ఆర్వో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు బోరు వేసుకోవడా నికి గానీ, ప్లాంట్ నడపడానికి కానీ అనుమతి తీసుకోకుండానే అనధికారికంగా వాళ్లకు ఇష్టమొచ్చినట్టు వాల్టా చట్టాన్ని తుంగలోకి తొక్కుతున్నారు. ఈ ప్లాంట్ల నిర్వహణకు14రకాల అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, బ్యూరో ఆఫ్ ఇండి యన్ స్టాండర్డ్స్ సర్టిఫికెట్, భూగర్భ జలసంస్థ, ఐఎస్ఐ, ఐఎస్వి, ల్యాబ్ పరీక్షా పత్రం, అర్ డబ్ల్యూఎస్, పర్యావరణ శాఖల అనుమతులు తప్పనిసరి. ఇష్టానుసారంగా బోర్లు వేసుకొని నిరంతరాయంగా నీటిని తోడడం వల్ల భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి.

**నాణ్యత ఎప్పటికపుడు పరీక్షించాలి....** ఆర్వో ప్లాంట్లలో వాటర్ను సురక్షితమని కచ్చితంగా చెప్పలేం. నిర్వాహకులు నిబంధనలు పాటించ కుండా ఇష్టానుసారంగా రసాయనాలు వినియోగిస్తే ఆ నీళ్లు తాగేవారికి రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. పైగా టీడీఎస్ నిబంధనల ప్రకారం లేకపోతే శరీరానికి కావలసిన పోషకాలు అందక అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. ప్లాస్టిక్ కవర్లలోని వాటర్, ప్లాస్టిక్ క్యాన్లు సరిగ్గా శుభ్రం చేయకుండా వినియోగించినా కలరా, టైఫాయిడ్, అతిసార, పచ్చకామెర్లు, కాలేయ, కిడ్నీ సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. బోరు, బావి నీళ్లు, రక్షితనీటి పథకాల నీళ్లను మరిగించి చల్లార్చి వడకట్టి తాగితే మానవ ఆరోగ్యానికి మంచిది.

**స్వచ్ఛమైన త్రాగు నీరు నేడు కరువైంది...** గత 30 సంవత్సరాలు మునుపు చేద బావుల్లో నీరు, బోరు నీరు తాగే సందర్భంలో ప్రజల ఆరోగ్యాలు చాలా వరకు బాగుండేవి కానీ 20 సంవత్సరాల నుంచి ఆర్ఓ సిస్టం ద్వారా వచ్చే మినరల్ వాటర్ను తాగి లేనిపోని అనారోగ్యాలకు బలవుతున్నాము ఈ త్రాగే మినరల్ వాటర్ కూడా పరిశుద్ధమైనది కాదు ఒక్కొక్క కంపెనీ వారు వారికి తోచిన రీతిలో త్రాగు నీటిని ప్యూర్ పైర్ చేసి అమ్ము కుంటున్ననారు,నేడు నీటిని వ్యాపార సామ్రాజ్యంగా మార్చేస్తున్నారు. ప్రలకు మంచి నీటిని అందించి సరఫరా చేసే బాధ్యత ప్రభుత్వం వారే తీసుకొని నీటిని సరఫరా బాగుంటుందని, ప్రైవేట్ ప్లాంట్ల పైన అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము.

**మినరల్ వాటర్ తాగడం వల్ల** ఆరోగ్యం **దెబ్బతింటుంది...** తాగునీరు రుచిగా తియ్యగా ఉండాలని ఆ నీటిలో పలు రకాల కెమికల్స్‌ని వాడుతున్నారు. ఆ నీరు త్రాగడం వల్ల బాగున్న ఆరోగ్యాలు కూడా చెడిపోతున్నాయి. ఆ నీరు తాగి ప్రజలు కిడ్నీ సమస్యలకు గురవుతున్నారు. పూర్వ కాలం పెద్దవాళ్లు బావుల్లో నీళ్లు తాగి 90సంవత్సారాలు బతికే వాళ్ళు కానీ ఇప్పుడు అన్ని రకాల కలుషితమైన ఆహారం తిని, కలుషితమైన నీరుతాగి ఆరోగ్యం చెడుపుకుంటున్నారు. అలా కాకుండా బోర్ నీటిని లేక బావి నీటిని తెచ్చి బాగా మరగ కాంచి ఆ నీటిని తాగితే ఆరోగ్యానికి చాలా మంచిదని అనిపిస్తుంది.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116